## క్లుప్తంగా

### క్రీడాకారుడికి సన్మానం



**డోర్నకల్:** స్థానిక బంకటసింగ్‌తండాకు చెందిన జాతీయ క్రీడాకారుడు బానోత్ చంద్రకిరణ్‌ను బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఘనంగా సన్మానించాడు. ఫారెస్ట్ ఉద్యోగి బానోత్ శ్రీరాం, సరళ దంపతుల కుమారుడు చంద్రకిరణ్ అనేక జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాడు. మంగళవారం చంద్రకిరణ్ ఇంటికి వెళ్లి ప్రవీణ్‌కుమార్ సన్మానించాడు.

### భరత్‌కుమార్‌కు..



**మహబూబాబాద్ రూరల్:** జాతీయ స్థాయి కరాటేలో గోల్డ్ మెడల్ సాధించిన భూక్య భరత్ నాయక్‌ను ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ మంగళవారం క్యాంపు కార్యాలయంలో సన్మానం చేసి ఆశీర్వదించాడు. కార్యక్రమంలో భరత్‌నాయక్ తల్లిదండ్రులు బాలునాయక్, స్వర్ణలత, కోచ్ అమీర్‌పాష, నాయకులు రమేష్, కిషన్ లాల్, రాజ్ పూత్, వేణుగోపాల్ నాయక్ పాల్గొన్నారు.

### కబడ్డీలో విద్యార్థుల ప్రతిభ



**కురవి:** జిల్లా కబడ్డీ జట్టులో స్థానం సాధించిన మండలంలోని నేరడ మోడల్ స్కూల్‌కు చెందిన కబడ్డీ క్రీడాకారులకు మంగళవాం స్కూల్‌లో అభినందించారు. ఈనెల 18న కురవిలో జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచిన సూర్యప్రకాశ్, హతిరామ్, జాన్సీరాణి, శ్రీజ, చరణ్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.అరుణ, పీడీ సురేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

### శబరిమలకు అయ్యప్పస్వాములు



**కురవి:** మండల కేంద్రం నుంచి అయ్యప్ప స్వామి మాలధరించిన స్వాములు 41 రోజుల దీక్షను ముగించుకుని మంగళవారం శబరిమలకు అయ్యప్పస్వామి సన్నిధికి బయలుదేరి వెళ్లారు. భద్రకాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో పూజారి సంజీవనం బూద్రి ఆధ్వర్యంలో స్వాములకు ఇరుముడి పూజ చేశారు. కార్యక్రమంలో నాగయ్య గురుస్వామి, వీరన్న, సంతోష్, సత్యం, సమ్మయ్య, యాకన్న, సంతోష్, వీరవెంకన్న పాల్గొన్నారు.

### మంత్రిని కలిసిన దొరవారి తిమ్మాపురం వాసులు



**గూడూరు:** మండలంలో అభివృద్ధికి ఆమడ దూరంలో దట్టమైన అడవిలోని దొరవారితిమ్మాపురం గ్రామస్తులు మంగళవారం మంత్రి ధనసరి సీతక్కను కలిశారు. ముందుగా ఆదివాసీ బిడ్డగా మంత్రికి పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు మూతి బద్రి, ఈసా శ్రీనివాస్, కల్తి భిక్షం, చీమల నర్సయ్య, నాగయ్య పాల్గొన్నారు.

### పశుమిత్రలకు వేతనాలు అందించాలి



**తొర్రూరు:** పశుమిత్రలకు కనీస వేతనాలు అందించాలని పశుమిత్ర వర్కర్స్ యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షుడు నజియాబేగం, ప్రధాన కార్యదర్శి కొంగరి గంగలు కోరారు. పశు మిత్రల సమస్యల పరిష్కారం కోరుతూ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పశుమిత్రలు కొత్త రజిని, శ్రావణి, సరళ, మంజుల, స్వప్న, అనిత, సంధ్యారాణి, రజిత పాల్గొన్నారు.

### కేసీఆర్ కిట్ పంపిణీ

**దంతాలపల్లి:** మండలకేంద్రంలో గల ప్రజావైద్యశాలలో మంగళవారం ఓ మహిళకు సుఖప్రసవం చేసి కేసీఆర్ కిట్ అందజేశారు. కార్యక్రమంలో వైద్యురాలు చైతన్య, సీహెచ్‌ఓ బాలాజీ, నర్సులు పద్మ, కవిత పాల్గొన్నారు.

# నా గెలుపు ప్రజలకే అంకితం

- ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటా..
- గ్రామాల్లో సమస్యల్ని పరిష్కరిస్తా..
- అభినందన సభలో ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



నెల్లికుదురు: ఎమ్మెల్యే మురళీనాయక్ దంపతులను గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

**నెల్లికుదురు:** మీరు కోరుకున్న నాయకుడిని అధిక మెజార్టీతో ఎన్నుకున్నరు.. ఈగెలుపు మీదే నా గెలుపు మీకే అంకితం చేస్తున్నా.. మీకు రుణపడి ఉంటా అంటూ మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ ఆనందంతో భావోద్వేగ భరితంగా ప్రసంగించాడు. స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన అభినందన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. అంతకు ముందు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు శాలువాలు, గజమాలలతో ఎమ్మెల్యే మురళీనాయక్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎంత క్షోభ అనుభవించారో ప్రత్యక్షంగా పరోక్షంగా చూసి చలించి పోయానన్నారు. మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన తమ్మనపల్లి సతీష్‌ను అప్పటి బీఆర్‌ఎస్ నాయకులు పెట్టిన తీరు, పోలీసులు వ్యవహరించిన తీరు తనను కలచివేసిందన్నారు. ఇప్పుడు ఒక్కొక్కరి ముక్కుకు తాడు వేసి గుంజుతామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. భూకబ్జాలు, అమాయకులను చేసి ఆడుకున్న వారి భరతం పట్టేందుకే సీఎం రేవంత్‌రెడ్డి ప్రక్షాళన ప్రారంభించాడన్నారు. అనంతరం మండలంలోని కాచికల్ బస్‌స్టేజీ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెస్టారెంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించాడు. కార్యక్రమంలో నాయకులు ఎదళ్ల యాదవరెడ్డి, సత్యపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, బైరు అశోక్ గౌడ్, లక్ష్మారెడ్డి, రామారావు, సత్యపాల్‌రెడ్డి, గుట్టయ్య, నాగరాజు, వెంకటేష్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

**నియోజకవర్గ అభివృద్ధికి కృషి**

**నెహ్రూసెంటర్:** మహబూబాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. సీపీఎం పార్టీ జిల్లా కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యేను పార్టీ శ్రేణులు మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, కార్యదర్శివర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, ఆకుల రాజు, అల్వాల వీరయ్య, నాయకులు సమ్మెట రాజమౌళి, కుర్ర మహేష్, కుమ్మరికుంట్ల నాగన్న పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేకు సన్మానం**

**మహబూబాబాద్ అర్బన్:** జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్యే మురళీనాయక్‌ను తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షుడు డోలి సత్యనారాయణ నలంద డిగ్రీ కళాశాల అధ్యాపకులు మంగళవారం సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ వై. కృష్ణప్రసాద్, శ్రీపాల్‌రెడ్డి, కృష్ణారావు, అధ్యాపకులు శంకర్, పాష తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీల్లో పతకాలు



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

**మహబూబాబాద్ రూరల్:** రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీల్లో మహబూబాబాద్ మండలంలోని వీఎస్ లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పతకాలు సాధించారని పాఠశాల హెచ్‌ఎం ప్రసాదరావు, పీఈటీ సమ్మెట ప్రేమ్‌కుమార్ తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ.. ఈనెల 16నుంచి తొర్రూరులో జరిగిన రాష్ట్రస్థాయి 17 ఏళ్ల బాలబాలికల బేస్ బాల్ పోటీల్లో విద్యార్థులు గోపిచంద్, సృజన్, మధుకర్, సుశాంత్ పాల్గొని బంగారు పతకాలు, కల్యాణి, షర్మిల వెండి పతకాలు సాధించారన్నారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ సుధాకర్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, లావణ్య, వెంకన్న, మోహన్, హరీశ్, సురేష్, షేక్ అలీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## జింకులోపం లేకుండా చూసుకోవాలి



నారుమడిని పరిశీలిస్తున్న సందీప్

**దంతాలపల్లి:** యాసంగి నాటువేసే పంట పొలాల్లో జింకు లోపం లేకుండా చూసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి సందీప్ అన్నారు. మండలంలోని పెద్దముప్పారం క్లస్టర్ గ్రామాలలో మంగళవారం నారుమడులను పరిశీలించాడు. ఈసందర్భంగా రైతులతో మాట్లాడుతూ.. చలితీవ్రత ఎక్కువగా ఉంది కనుక నారు మడులపై రాత్రిసమయంలో ప్లాస్టిక్ టార్పాలిన్ కప్పి ఉదయం తీయాలన్నారు. అదే విధంగా ఎకర పొలం నారుమడికి నాటు వేసే 10రోజుల ముందు కార్బోఫ్యూరన్ గులికలు వేసినట్లైతే నారు ఆరోగ్యంగా ఉంటుందన్నారు. రైతులు యాకుబ్, వెంకన్న, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## 25న భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు

**మహబూబాబాద్ రూరల్:** తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో (డిసెంబర్ 23న గీతా జయంతి సందర్భంగా) ఈ నెల 25వ తేదీన భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహిస్తామని కార్యక్రమ నిర్వహణ బాధ్యులు ఇమ్మడి రవికుమార్ మంగళవారం తెలిపారు. విద్యార్థులకు శ్రీమద్భగవద్గీత మూడో అధ్యాయం కర్మయోగంలోని 30 శ్లోకాలు, ఆరు, ఏడు తరగతులు మొదటి గ్రూపు, 8, 9వ తరగతి విద్యార్థులు రెండో గ్రూపుగా విభజించి పోటీలు నిర్వహిస్తామన్నారు. పట్టణంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో ఉదయం 10 గంటల పోటీలు ఉంటాయని తెలిపారు. 700 శ్లోకాలు పూర్తిగా వచ్చిన వారికి కూడా పోటీలో ఉన్నాయని, చిన్నపిల్లలు, పెద్దలకు 18 సంవత్సరాలు పైబడిన పెద్దవారికి కూడా ఉన్నాయని, రెండు విభాగాలుగా విభజించి పోటీలు నిర్వహిస్తారన్నారు. పూర్తి వివరాలకు టీటీడీ నుంచి కృష్ణమూర్తి 94417 90725, ఇమ్మడి రవికుమార్ 97058 62076, కొండ్లె వెంకటేశ్వర్లు 99851 35798, రూపిరెడ్డి శ్రీలత 94404 21209 నంబర్లలో సంప్రదించాలన్నారు.

## బాధిత కుటుంబానికి న్యాయం చేస్తాం



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

**గార్ల:** ఉద్యోగం రావడం లేదని మనస్థాపానికి గురై పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఎర్రమట్టి తండాకు చెందిన భూక్యా వినయ్ కుటుంబాన్ని మంగళవారం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పరామర్శించాడు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని, కుటుంబానికి అండగా ఉంటామని, అధైర్య పడొద్దని భరోసా ఇచ్చాడు. అలాగే ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు, జిల్లా నాయకులు గుండా వెంకట్‌రెడ్డి, శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, మాజీ సర్పంచ్ జాటోత్ రమేష్, తదితరులు ఉన్నారు.

### జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన శృతి

**నర్సింహులపేట:** మండలంలోని జయపురం గ్రామానికి చెందిన రాసమల్ల శృతి జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. మహబూబ్‌నగర్ నారాయణపేటలో జరిగిన 67వ రాష్ట్రస్థాయి అండర్-14 వాలీబాల్ క్రీడల్లో వరంగల్ జిల్లా నుంచి పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి ఎంపికైనట్లు కోచ్ నెలకుర్తి వీరారెడ్డి మంగళవారం తెలిపాడు. ఈనెల 22న ఒడిషాలోని భువనేశ్వర్‌లో 67వ ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయిల్లో పాల్గొంటుందని పేర్కొన్నాడు. ఆమె ఎంపికపై గ్రామస్తులు, ఉపాధ్యాయలు హర్షం వ్యక్తం చేశారు,

### క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్

**మహబూబాబాద్ అర్బన్:** క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ప్రభుత్వ పాఠశాల పీఈటీ రాజకుమారి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో మంగళవారం ఎస్‌జీఎఫ్ అండర్ 14,17 తైక్వాండో ఎంపిక పోటీలు నిర్వహించారు. కోచ్‌లు రమేష్, రాంబాబు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

### జిల్లా కమిటీ ఎన్నిక



ఎన్నికైన కమిటీ సభ్యులు

**నెహ్రూసెంటర్:** ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎంఎస్ మహబూబాబాద్ జిల్లా నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ఇన్‌చార్జ్ బిర్రు మహేందర్‌మాదిగ మంగళవారం తెలిపాడు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా శాగంటి రమేష్, జిల్లా అధికార ప్రతినిధిగా పోలెపాక ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇరుగు రవి, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా పోలెపాక ఎల్లయ్య, జిల్లా అధికార ప్రతినిధిగా మిడతపల్లి యాకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సంగపాంగు శ్రీనివాస్, జిల్లా మహిళా అధ్యక్షురాలిగా ఎండి.రజియా, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలిగా కత్తుల రేణుక, అధికార ప్రతినిధిగా మంద సావిత్రి, ప్రధాన కార్యదర్శిగా కృష్ణవేణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు



మాట్లాడుతున్న శ్రీనివాస్‌యాదవ్

**డోర్నకల్:** కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్‌యాదవ్ కోరారు. స్థానిక జైన్ భవన్‌లో మంగళవారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో త్వరలో డోర్నకల్‌లో నిర్వహించనున్న పార్టీ విజయోత్సవ సభ పార్టీలో చేరికల గురించి చర్చించారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ.. పార్టీ విజయం కోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సుమేర్‌చంద్ జైన్, మాదా శ్రీనివాస్, హనుమంతరావు, శీలం శ్రీనివాస్, ఎల్లావుల హరికృష్ణ, సంద్రగిరి కృష్ణమూర్తి, మామిడి నాగరాజు, ఖాదర్‌బాబా పాల్గొన్నారు.

## పారదర్శకత లేని ఆడిట్ గ్రామసభలు



బాల్నిధర్మారంలో ప్రజలు లేక వెలవెలబోయిన గ్రామసభ

**మరిపెడ రూరల్:** మరిపెడ మండలం గాలివారిగూడెం, బాల్నిధర్మారం, గుర్రప్పతండ, చింతలగడ్డతండా, వెంకంపాడు తదితర గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన సామాజిక తనిఖీ గ్రామ సభల్లో పారదర్శకత లోపించింది. ఆయా గ్రామాల్లో నిర్వహించిన ఆడిట్ గ్రామ సభలకు కనీసం గ్రామస్తులు హాజరుకాకపోవడం విస్మయం వ్యక్తమవుతుంది. దీంతో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన అవకతవకలు వెలుగులోకి రాకపోవడం గమనార్హం. ఉపాధి హామీ కింద ఆయా గ్రామాల్లో కోట్ల రూపాయలు వెచ్చించి చేపట్టిన పనుల్లో కనీసం పురోగతి కనిపించడంలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేడు మరిపెడ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావేదికలో వెలుగులోకి వస్తాయో లేదో అని పలువురు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలి



మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

**బయ్యారం:** కొట్లాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో ప్రజల ఆకాంక్షను నెరవేరాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో నిర్వహించిన బయ్యారం, గార్ల మండలాల పార్టీ శ్రేణుల సమావేశంను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పదేళ్ల పాలించిన బీఆర్‌ఎస్ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు. సమస్యలపై ప్రజలను చైతన్యం చేసి బలమైన ప్రజాఉద్యమాలను నిర్మించడమే విప్లవ శ్రేణుల లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, నాయకులు సత్యనారాయణ, పద్మ, మురళీకృష్ణ, నాగేశ్వరరావు, వీరభద్రం, నర్సింహా, కోటమ్మ, లింగన్న, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సత్యవతి రాథోడ్ సోదరుడి మృతి



కిషన్‌నాయక్ (ఫైల్)



కురవి: నివాళులర్పిస్తున్న రెడ్యానాయక్

**కురవి:** మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజి) శివారు పెద్దతండా గ్రామంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ అన్నయ్య(సోదరుడు) మాజీ సర్పంచ్, ఎంపీటీసీ గుగులోత్ కిషన్‌నాయక్(68)గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు. పలువురు ప్రముఖులు సత్యవతిరాథోడ్‌ను, కిషన్‌నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, మదన్‌లాల్, గుడిపూడి నవీన్, సొసైటీ చైర్మన్‌లు గార్లపాటి వెంకటరెడ్డి, మూలమధూకర్‌రెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

**ఎమ్మెల్యే నివాళి**

**మహబూబాబాద్ రూరల్:** కిషన్ నాయక్ మృతికి ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ సంతాపం తెలిపాడు. అనంతరం ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్‌ను పరామర్శించాడు.

### నియామకంపై హర్షం

**బయ్యారం:** మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని నియమించడంపై కాంగ్రెస్ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తగిర సత్తిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ మల్లయ్య, వార్డు మెంబర్ కోటయ్య, రాధాకృష్ణగౌడ్, నారాయణరెడ్డి, రవీందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం


**హెచ్‌ఎంకు సన్మానం**

**బయ్యారం:** మండలంలోని రామచంద్రాపురం యూపీఎస్ హెచ్‌ఎంగా పనిచేసి గెజిటెడ్ హెచ్‌ఎంగా పదోన్నతిపై వెళ్లిన చాపల వేణుగోపాల్‌రెడ్డిని మంగళవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో రామచంద్రాపురం హెచ్‌ఎం వెంకన్న, ఎస్‌ఎంసీ చైర్మన్ బాలేశం, ఉపాధ్యాయులు శ్రీదేవి, ధనమ్మ, కృష్ణకుమారి, లావణ్య, మధుబాబు, సీతారాములు, భావ్‌సింగ్, అంజయ్య పాల్గొన్నారు.

**ఉపాధ్యాయులకు సన్మానం**

**కేసముద్రం:** మండలంలోని తాళ్లపూసపల్లి జెడ్పీ హైస్కూల్ నుంచి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు యాదగిరి, కోట్య, మల్లారెడ్డి, సోమయ్యలను మంగళవారం ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావుల నవీన్‌రెడ్డి, ఉపాధ్యాయులు నరేష్‌కుమార్, శ్రీనివాస్, గోపికృష్ణ, కుమారస్వామి, భార్గవి, రమేష్, పీఈటీ నసీరుద్దీన్ పాల్గొన్నారు.

**రాష్ట్ర సునామీ పార్టీ ప్రచార కార్యదర్శిగా యాకేందర్‌గౌడ్**



**తొర్రూరు రూరల్:** అఖిల భారత అత్యంత వెనుకబడిన ప్రజల సునామీ పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన పంజాల యాకేందర్‌గౌడ్‌ను నియమించినట్లు పార్టీ జాతీయ అధ్యక్షుడు చీకటి భూపాల్‌గౌడ్ మంగళవారం తెలిపాడు.

**ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది**



**పెద్దవంగర:** సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ వెనకదాసుల రామచంద్రయ్యశర్మ అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల హెచ్‌ఎం అర్రోజు విజయ్‌కుమార్ పదోన్నతిపై బదిలీ కాగా మంగళవారం పాఠశాలలో ఉపాధ్యాయ బృందం ఆయనను సత్కరించింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజలింగం, సదయ్య, పాషా, అంజయ్య, అలీ, యాకయ్య, విజయ్‌కుమార్, వెంకన్న, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

**ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలి**

**కేసముద్రం:** రాష్ట్ర ప్రభుత్వం మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేయాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బిచ్చానాయక్, వేల్పుల వెంకన్న, సురేష్, నాగయ్య పాల్గొన్నారు.

**ఎర్రజెండాలు ఎగురవేయాలి**

**కురవి:** ఈనెల 26వ తేదీన సీపీఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎర్రజెండాలను ఎగురవేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి మంగళవారం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బుడమ వెంకన్న, మండల కార్యదర్శి కర్నం రాజన్న, సమ్మయ్య, తురక రమేష్, దొంతు రామ్మూర్తి, బస్వ కొమురయ్య, కన్నె వెంకన్న పాల్గొన్నారు.

**5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు**

**కేసముద్రం:** తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశాలకు గాను, ఈనెల 19వ తేదీ నుంచి, 2024 జనవరి 6వ తేదీ వరకు 4వ తరగతి విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఇనుగుర్తి గిరిజన గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే ఫిబ్రవరి 11వ తేదీన ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

**నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలి**

**నర్సింహులపేట:** రైతులు మిరప విత్తనాలను నాణ్యమైన వాటిని ఎంపిక చేసుకోవాలని, నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడులు వస్తాయని ఇన్‌చార్జ్ ఏఓ రామకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని ఎర్రచక్రుతండాలోని జాటోత్ శ్రీనునాయక్ అనే రైతు మిరప తోటను పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, డీలర్ రవీందర్‌రెడ్డి, రవికుమార్, కుమార్‌రెడ్డి, అరుణ్‌రావు, రైతులు పాల్గొన్నారు.

**'రైతుబంధు' నగదు జమ**

**గార్ల:** మండలంలో ఇప్పటి వరకు ఒక ఎకరం లోపు రైతులకు, రైతుబంధు రైతుల ఖాతాల్లో జమ అయినట్లు మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు మంగళవారం తెలిపారు. మండలంలో 2,748 మంది రైతులకు గాను రూ.88లక్షలు రైతుల ఖాతాల్లో పడినట్లు వెల్లడించారు. విడతల వారీగా రైతుబంధు నగదు రైతుల ఖాతాల్లో పడనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**రహదారికి ఇరువైపులా ముళ్ల చెట్లు**



**గార్ల:** గార్ల నుంచి మహబూబాబాద్ వెళ్లే డబుల్ బీటీ రహదారికి ఇరువైపులా రేగిముళ్ల చెట్లు అల్లుకపోవడంతో డబుల్ రోడ్డు కాస్తా సింగిల్ రోడ్డుగా మారింది. మండలంలోని అంజనాపురం నుంచి దుబ్బగూడెం వెళ్లే గ్రామాల మధ్యన బీటీ రహదారికి ఇరువైపుల ముళ్ల చెట్లు కనిపిస్తున్నాయి. దీంతో ఈ రహదారిలో ఎదురెదురుగా రెండు వాహనాలు వస్తే మాత్రం ఈ ముళ్లపొదలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**జీపీ కార్యదర్శి మృతి**



రమేశ్ (ఫైల్)

**దంతాలపల్లి:** మండలంలోని తూర్పుతండా గ్రామపంచాయతీలో జీపీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న గంగిశెట్టి రమేశ్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. రమేష్ మృతికి ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంపీఓ అప్సర్‌పాషా, తోటి ఉద్యోగులు, విజయకుమార్, కృష్ణ, లక్ష్మీకాంత్, విజయ్, అక్షర, రామస్వామి, తదితరులు సంతాపం తెలిపారు.

**బైక్ అదుపుతప్పి యువకుడికి తీవ్రగాయాలు**



**చిన్నగూడూరు:** బైక్ అదుపుతప్పి యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని ఉగ్గంపల్లి శివారు మాలోత్ తండాకు చెందిన మాలోత్ బిక్షపతి వ్యక్తిగత పని నిమిత్తం జిల్లా కేంద్రానికి వెళ్లి ఉగ్గంపల్లికి తిరిగి వస్తుండగా మండల కేంద్రంలో మలుపు వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనున్న గోడను ఢీకొట్టింది. దీంతో అతడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రుడిని 108లో జిల్లా ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## భూ కబ్జాదారుడిపై చర్య తీసుకోవాలి

**మరిపెడ రూరల్:** తాత ముత్తాతల నుంచి వస్తున్న వ్యవసాయ భూమిని లాక్కునేందుకు ప్రయత్నిస్తున్న ఓ వ్యక్తిపై చర్య తీసుకోవాలని బాధితుడు పర్కజాల తండాకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు బానోతు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరాడు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పర్కజాలతండాలోని సర్వే నంబర్ 113 తన తండ్రి నుంచి వచ్చిన 20గుంటల వ్యవసాయ భూమిని తనదే అంటూ తన చిన్నాన్న కుమారుడైన బానోతు కొండయ్య భూతగదాలకు తెరలేపాడు. ఈ క్రమంలోనే 20 గుంటలు భూమి తనదే అంటూ నకిలీ భూపత్రాలు సృష్టించి గ్రామంలో పంచాయతీలు పెట్టి భూమిని కాజేసే ప్రయత్నం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. అదేవిధంగా గ్రామంలోని మరికొందరి గిరిజన రైతుల భూములను కూడా రెవెన్యూ రికార్డులను మార్చి తన పేరుపై అక్రమంగా ఎక్కించుకుని రైతుబంధు పొందుతున్నాడని ఆరోపించారు. ఇప్పటికై ఇట్టి విషయంపై విచారణ చేపట్టి సదరు వ్యక్తిపై కఠిన చర్య తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని వేడుకున్నాడు.